క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత



ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నామని, అభివృద్ధితోపాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యనిస్తూ చిత్తశుద్ధితో అమలు చేశామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో పర్యటించిన శనివారం పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను అబ్బయ్యచౌదరి పరిశీలించారు. గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోసెఫ్ నగర్‌లో సచివాలయం వద్ద లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అంకన్నగూడెంలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల భవనానికి సర్పంచ్ దుక్కిపాటి మహాలక్ష్మడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. బి సింగవరంలో రూ.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.

పేదల హృదయాల్లో కొలువైన సీఎం జగన్

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల సాకారం చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కొనియాడారు. శనివారం చాటపర్రు జగనన్నకాలనీలో పేదల కట్టుకున్న ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారుడు గండి బాలకృష్ణ దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని బహుమతి అందజేశారు. లబ్ధిదారుడి ఇంటిపై సీఎం జగన్ చిత్రపటాన్ని ముద్రించడంపై సంతోషం వ్యక్తం చేశారు. వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, సర్పంచ్‌లు గుడిపూడి రఘు, వల్లీ లక్ష్మీదుర్గ ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మానసిక, శారీరక ఎదుగుదలకు ఆధ్యాత్మిక భావన ఎంతో అవసరమని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం మొండికోడులో నిర్వహించిన అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.

సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

పెదపాడు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నారని ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలులో బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసారు. రూ.4 లక్షల జెడ్పీ నిధులతో చిన సత్యవోలు రామిలేరు గట్టుపై గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించారు. రూ. 3.92కోట్లతో 11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసారు. రూ..20 లక్షల జీజీఎంపీ నిధులతో సీసీ డ్రెయినేజీలు, సీసీ రోడ్డులు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, స్థానిక నాయకులు వైకుంఠపు ధనంజయ్, పెంకి శివ శ్రీనివాస్, సాదం కిశోర్ పాల్గొన్నారు.

రోశయ్య సేవలు మరువరానివి



మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

ఉంగుటూరు: రోశయ్య ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరవరానివని ఆర్య వైశ్య సంఘం ప్రతినిధి, దుర్గమల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబరు మారెం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కైకరం సెంటర్లో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని మారెం వెంకటేశ్వరావు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం తాడేపల్లిగూడెం గౌరవ అధ్యక్షుడు వబిలిశెట్టి నటరాజు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కొనగళ్ల హరినాథ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోనా హనుమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు, రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

ఉంగుటూరు: రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ఉంగుటూరు నియోజకవర్గ అభ్యర్థి పుప్పాల వాసుబాబును, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ను గెలిపించాలని పంచాయతీరాజ్ వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి అన్నారు. శనివారం కైకరం 3,4, 5 వార్డుల్లో 13 వరోజు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి మట్టముళ్ళ, గంజి రవి, మూకల శ్రీను, బద్ది గోవిందు, కొట్టేటిశ్రీను, సంపతి వెంకటరావు, పండు, నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- దెందులూరులో మేము సిద్ధం.. మా గ్రామం సిద్ధం ప్రారంభం
- పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్



దెందులూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్

దెందులూరు: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, దెందులూరులో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం రాత్రి దెందులూరులో మేము సిద్ధ– నా గ్రామం సిద్ధం పోస్టర్లను ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, దెందులూరు నియోజకవర్గ పరిశీలకులకు నెరుసు రాంబాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ప్రజాప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో 90 శాతం ఇచ్చిన హామీలతో పాటు నవరత్నాలతో పాటు అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొలువుదీరారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం, క్రిస్టియన్లు, మహిళ, యువత అందరి మనస్సుల్లో స్థానం సంపాదించుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలన్నీ అమలు చేసి దేశమంతా ఏపీ వైపు చూసేలా చేసిన ఏకైక ప్రజానాయకుడన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు 2 లక్షల మెజార్టీ రావడం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. రెండు నెలల పాటు నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు ప్రణాళిక, సమన్వయంతో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. రేపటి నుంచి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం జగనన్న ప్రభుత్వాన్ని అందరం కలిసి మరోసారి ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ దెందులూరు, ఏలూరు పార్లమెంట్‌కు ఉన్నత విద్యనభ్యసించిన యువకులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోటీకి ఎంపిక చేశారన్నారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి, మహిళా సంక్షేమం లక్ష్యంగా అబ్బయ్యచౌదరి, తాను సమష్టిగా కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అబ్బయ్యచౌదరిని, ఎంపీగా తనను గెలిపించాలని సునీల్ కుమార్ కోరారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రగల్భాలు పలికిన చింతమనేని ప్రభాకర్‌ను కొఠారు అబ్బయ్యచౌదరి అసెంబ్లీ ఎన్నికల్లో కోలుకోలేని దెబ్బతీసి విజయం సాధించారన్నారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి చేసిన అభివృద్ధి, సంక్షేమం ఆయన విజయానికి సోపానమన్నారు. అనంతరం ఓపెన్ టాప్‌పై ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు, పార్టీ కన్వీనర్లు కామిరెడ్డి నాని, జానంపేట బాబు, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, హస్తకళల రాష్ట్ర డైరెక్టర్ ఎన్. సూర్యనారాయణ, ఎంపీటీసీలు తోట విజయకుమారి, తాళ్ళూరి నాగరాజు, ఆనంద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, కొంగర రత్నకుమార్, కిషోర్, పిళ్ళెం శ్యాంతంబి, సంపెంగ తిలక్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్లు, అన్ని విభాగాలు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం దెందులూరు విచ్చేసిన కొఠారు అబ్బయ్యచౌదరికి, ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్‌కు వైఎస్సార్ సీపీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు.

సమరానికి 'సిద్ధం'

పెదవేగి : సార్వత్రిక ఎన్నికల కోడ్ విడుదల చేసిన సందర్భంగా సమరానికి సిద్ధం అంటూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాన్ని రేకెత్తించారు. శనివారం 'మేము సిద్ధం – మా ఊరు సిద్ధం' అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించడానికి దెందులూరుకు వెళ్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి కొండలరావుపాలెంలో హారతులు పట్టి, అక్కచెల్లెమ్మలు ఆశీర్వదించారు.

ఆలయాల్లో పూజలు

కొండలరావుపాలెంలోని మేరీమాతను, గంగానమ్మ తల్లి వారిని, శ్రీరాముల వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాట్నాలకుంట చేరుకుని రాటాన్లమ్మ తల్లి వారిని, సాయిబాబా వారిని అబ్బయ్య చౌదరి దర్శించుకున్నారు. అక్కడి నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి దెందులూరు వెళ్లారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే కొఠారుకు ఘన స్వాగతం పలికారు.

ఎన్నికల ప్రక్రియలో సిబ్బంది చురుగ్గా పాల్గొనాలి

- ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావలి



ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి ఖాజావలి



ఉంగుటూరులో ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

ఉంగుటూరు: కోడ్ ఆఫ్ కాండాక్టు అమల్లోకి వచ్చిందని, ఎన్నికలలో పనిచేసే సిబ్బంది చురుగ్గా పనిచేయాలని ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావల్లీ వెల్లడించారు. శనివారం ఉంగుటూరులో నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల్లో పాల్గొనే అధికార్లకు ఎన్నికల నియమావళిపై శిక్షణనిచ్చారు. సమావేశంలో రిటర్నింగు అధికారి ఖాజావలి మాట్లాడుతూ ప్రతి ఫ్లయింగ్ స్క్వాడ్‌కి వెహికల్ ఇస్తామని, యాప్ ద్వారా ప్రతిరోజు రిపోర్టు చేయాల్సి ఉందని తెలిపారు. 66 పేజీల నిబ్బందనలు పాటించాలని తెలిపారు. ఏ సమస్య ఉత్పన్నమయినా 50 నిమిషాల్లో మీ పరిధిలో, 100 నిమిషాల్లో నా పరిధిలో పరిష్కరించాల్సి ఉందని ఆర్వో ఖాజావలి తెలిపారు. రహదారిపై చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. 50 వేలు మించి ఎవరు తీసుకువెళ్లినా ఆధారాలు చూపాలని తెలిపారు. పార్టీల స్టార్ క్యాంపెయినర్లు రూ.లక్ష వరకూ తీసుకువెళ్లవచ్చునని ఆర్వో వివరించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో బ్యానర్లు, ఫ్లెక్సీలు అడ్వటైజ్‌మెంట్లు ఉండరాదని తెలిపారు. అనుమతి పొందిన వాటికన్నా ఎక్కువ వాహనాలు, జెండాలు బ్యానర్లు వాడినా వీడియో తీసి పంపాల్సి ఉందని ఆర్వో చెప్పారు. చేబ్రోలు, భీమడోలు రైల్వేగేట్లు, నిడమర్రు దళిత కాలనీ చెక్ పోస్టు, గణపవరం –ఉండి సరిహద్దుల్లో ఉన్న చెక్క పోస్టుల వద్ద రెండు షిఫ్టుల్లో తనిఖీలు చేయాలని తెలిపారు. వీడియోగ్రాఫర్లు, ప్రింటు అండ్ మీడియా వారు అనుసరించాల్సిన నిబంధనలు వివరించారు. సమావేశంలో సహాయ రిటర్నింగు అధికార్లు వెంకట శివయ్య, రాంబాబు, పోసిబాబు, వరహాలయ్య, ఎంపీడీవోలు ప్రభాకరరావు, స్వర్ణలత, శర్మ, శివరామకృష్ణయ్య, సీఐ సుభాష్ మాట్లాడారు.

ప్రతిఒక్కరూ ఎన్నికల కోడ్‌ను అనుసరించాలి

పెదవేగి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మండల పరిధిలోని రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కోడ్‌ను అనుసరించి నడుచుకోవాలని పెదవేగి ఎంపీడీవో ఏ వెంకటరమణ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులు, సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరినుద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి అధికారులకు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సూర్యప్రభ, వైఎస్సార్ సీపీ నాయకులు జానంపేట బాబు, టీడీపీ నాయకులు బొప్పన సుధాకర్, బీజేపీ నాయకులు ఉండవల్లి వెంకట్రావు, జనసేన నుంచి తిరుపతి వాసు, గ్రామ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

ఉంగుటూరు: ఉంగుటూరు సెంటర్లోని రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను గ్రామ పంచాయతీ అధికారులు శనివారం రాత్రి తొలగించారు. నారాయణపురం, చేబ్రోలు, కైకరం, బాదంపూడి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారులు అమలు చేశారు.

వాసుబాబును భారీ మెజార్టీతో గెలిపిస్తాం



నౌడు రమణను కలిసి మద్దతు ప్రకటించిన జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు

గణపవరం: వైఎస్సార్ సీపీకి బీసీలంతా అండగా ఉంటామని జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రకటించారు. ఇటీవల వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నేత, బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నౌడు వెంకటరమణను శనివారం పత్తేపురంలోని ఆయన స్వగృహంలో కలిసి వైఎస్సార్ సీపీలో చేరడంపై తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ విభాగం కార్యదర్శి కేఎస్‌డీ ప్రసాద్, ద్వారకాతిరుమల మండల బీసీ సంఘం కార్యదర్శి ఏసుబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీసీల పక్షపాతిగా ఐదేళ్ల పాలన సాగించారని అన్నారు. పార్టీలో చేరిన నౌడు రమణకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నౌడు రమణ వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన మరణానంతరం తనయుడు వైఎస్ జగన్‌కు మద్దతుగా గణపవరం జెడ్పీటీసీ పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. అనంతరం టీడీపీ, జనసేన పార్టీల్లో చేరి, తిరిగి సొంత గూటికి చేరారన్నారు. త్వరలోనే నౌడు రమణ నేతృత్వంలో నియోజకవర్గంలోని బీసీ సంఘాలు, ఉప సంఘాలతో సమావేశమై వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు కోరతామన్నారు. పుప్పాల వాసుబాబును భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.


ఎమ్మెల్యే వాసుబాబు కార్యాలయం వద్ద సంబరాలు



వాసుబాబుకు కేకు తినిపిస్తున్న ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, పార్టీ నేతలు

గణపవరం: ఉంగుటూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పేరును శనివారం పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించడంతో పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని వాసుబాబుకు అభినందనలు తెలిపారు. కేకుకోసి ఎమ్మెల్యే వాసుబాబుకు కేకు తినిపించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ తన పనితీరుపై సంతృప్తి చెందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెండో ఆలోచన లేకుండా తన అభ్యర్థిత్వాన్ని రెండోసారి ప్రతిపాదించడంపై వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల కాలంలో చిన్న అవినీతి మరక అంటకుండా నిజాయతీగా, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేశానని, మరోసారి అవకాశం ఇస్తే ఇంతకు మించి ప్రజల అభిమానాన్ని పొందుతానని అన్నారు. గత ఎన్నికలలో జిల్లాలోనే అత్యధికంగా 36 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించాలని, రానున్న ఎన్నికలలో ఇంతకు మించి మెజార్టీ సాధించే విధంగా పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కోరారు. భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, నాలుగు మండలాల ఎంపీపీలు అర్ధవరం రాము, ధనుకొండ ఆదిలక్ష్మి, గంటా శ్రీలక్ష్మి, కనుమాల రామయ్య, జెడ్పీటీసీ సభ్యులు దేవారపు సోమలక్ష్మి, కోడే కాశీ, కొరిపల్లి జయలక్ష్మి, తుమ్మగుంట రంగాభవాని, పార్టీ కన్వీనర్లు దండు రాము, సంకు సత్యకుమార్, మరడ మంగారావు, రావిపాటి సత్తిబాబు, జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, కాకర్ల శ్రీను, నడింపల్లి సోమరాజు, మాదేటి సురేష్, పోలిశెట్టి రమేష్, ధనుకొండ బుజ్జి, నిమ్మల రమేష్, సంకు నాగేషు, కొనిశెట్టి రమేష్ వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వాసుబాబును కలిసి అభినందనలు తెలిపారు.


జిల్లాలో 92 శాతం ఓటింగే లక్ష్యం



మాదేపల్లిలో కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న డీపీఓ శ్రీనివాస్

ఏలూరు రూరల్: రానున్న ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఓటింగ్ 92 శాతానికి పెంచడమే లక్ష్యమని డీపీఓ, స్వీప్ నోడల్ ఆఫీసర్ తూతిక శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలో ఉపాధి హామీ పథకం కూలీలకు ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వె ప్రసన్నవెంకటేష్ ఆదేశాల మేరకు ఓటింగ్ శాతం పెంచేందుకు ఓటర్స్ టర్న్ అవుట్ ప్రకారం స్వీప్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 79.77 శాతం, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 83.75 శాతం పోలింగ్ నమోదైందని గుర్తుచేశారు. ఏలూరు నియోజకవర్గంలో అత్యల్పంగా 68.10 శాతం నమోదైందని చెప్పారు. దీనికి పట్టణ ప్రాంతాల్లో ఎగువ శ్రేణి, యువత ఓటింగ్‌కు దూరంగా ఉండడమే కారణమన్నారు. ప్రజలు ఓటు ప్రాధాన్యత తెలుసుకోవాలని కోరారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ బి.రాము మాట్లాడుతూ జిల్లాలోని 27 మండలాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి, కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ భద్రత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

గణపవరం: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించిందని, దాదాపు 35 వందల రకాల రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చి ఉచితంగా వైద్యం అందిస్తున్నదని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన గణపవరం మండలం వరదరాజపురం సర్పంచ్ కోడేటి నర్సింహమూర్తి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడైన నర్సింహమూర్తి అకాల మరణం పొందడం దురదృష్టకరమని, వైద్యానికి అయిన ఖర్చులో కొంత మొత్తాన్ని ప్రభుత్వం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి రూ.11 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈవారంలోనే సుమారు రూ.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

భీమడోలు: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల శాఖా గ్రంథాలయాల్లో శనివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌టీ అమర్‌నాథ్, జి.నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేకాంధ్ర సాధకుడు పొట్టి శ్రీరాములు

పెదవేగి : ప్రత్యేకాంధ్ర సాధకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని ఆర్యవైశ్య సంఘం వాసవీ క్లబ్ పెదవేగి అధ్యక్షుడు కొనకళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పెదవేగిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ కార్యదర్శి కందుల బలరామకృష్ణ, కోశాధికారి కొనకళ్ళ బలరామకృష్ణ సభ్యులు పాపారావు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం



పునుకొల్లులోని విరూపాక్షస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో భక్తులు

పెదపాడు: పునుకొల్లు గ్రామంలోని పంచాయతన విరూపాక్షస్వామి ఆలయంలో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ధ్వజ స్థంభ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, ఎంపీటీసీ అక్కినేని గోపి చంద్ర దుర్గాప్రసాద్, కంభంపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు. ఎంపీటీసీ అక్కినేని గోపి ఈ ధ్వజ స్తంభాన్ని అందించారు.

పెదపాడు సెంటర్‌లో పోలీస్ కవాతు

పెదపాడు: జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు మండలంలోని పెదపాడులో సీఆర్‌పీఎఫ్ పోలీసులతో పెదవేగి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపాడు ఎస్సై శుభశేఖర, పోలీసు సిబ్బంది శనివారం కవాతు నిర్వహించారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణలో అలసత్వం వద్దు

పెదపాడు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నియమ నిబంధనలు పాటించి పరీక్షలు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఇన్విజిలేటర్లదేనని ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి తెలిపారు. మండలం పరిధిలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు 21 పాఠశాలల నుంచి 1,025 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల నుండి 595 మంది, 10 ప్రైవేటు పాఠశాలల నుంచి 430 మంది హాజరు అవుతున్నట్లు చెప్పారు. మండలంలో పరీక్షల నిర్వహణకు 7 కేంద్రాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అన్ని సెంటర్లలో సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తామన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, వైద్య శాఖ ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో 13 హైస్కూళ్లకు చెందిన 698 మంది విద్యార్థులు సోమవారం నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నట్లు ఎంఈవో 2 శ్రీనివాసరావు తెలిపారు.

టెన్త్ పరీక్షల నిర్వహణలో అలసత్వం వద్దు

భీమడోలు: పోలసానిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక కళాశాల పరీక్షా కేంద్రంలో ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ పరీక్షా కేంద్రానికి నియమించిన ఇన్విజిలేటర్లతో శనివారం పోలసానిపల్లి చీఫ్ సూపరిండెంటెంట్ సత్యనారాయణ సమావేశాన్ని నిర్వహించి వారికి తగు సూచనలందించారు. పరీక్షా కేంద్రంలో 8 తరగతి గదుల్లో 160 మందికిపైగా విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. ఇన్విజిలేటర్లు ఒక్క గంట ముందుగానే రావాలని ఆయన కోరారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నిడమర్రు: పెదనింద్రకొలను జెడ్పీస్కూలు నుంచి సోమవారం ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే 67 మంది విద్యార్థులకు శనివారం ఎంఈవోలు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు పుచ్చల శేషు, కె. రాంబాబు హాజరై విద్యాసామగ్రి పంపిణీ చేసారు. ఈ పరీక్షా సామగ్రిని ఉషోదయ స్కూల్ నిర్వాహకులు గుణ్ణం బుల్లబ్బాయి అందిచినట్లు హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. జాకబ్‌రాజు, మోహనరెడ్డి పాల్గొన్నారు.

లింగంపల్లికి సేవా శ్రేష్ఠత అవార్డు

నిడమర్రు: దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హాజరైన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరుపున చైర్మన్ ఎస్ఎస్‌వీఎస్ మణికంఠకు ప్రత్యేక గౌరవ సేవా శ్రేష్ఠత అవార్డుతో సత్కరించారు. ఢిల్లీలో వేదికగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మణికంఠ మాట్లాడుతూ నోచర్ల శ్రీనివాసరావు (జిల్లా వైస్ చైర్మన్- అడ్మిన్), సంకు నాగేషు (జిల్లా వైస్ చైర్మన్)గా నియమించారని సంబంధిత పత్రాలను మల్లు రవి అందించినట్లు తెలిపారు.